# ఒకే ఒక గంతు

ఎంతగా మానవుడు అరికడుతూంటే, అంతకంటె ఎక్కువ ఉధృతంగా గోదావరి వస్తుంది అనుకొంటాను. ప్రతీ యేడూ వరద రావడమే, ప్రతీ యేడూ రాదారిపడవమీద కొన్నాళ్లు జనం వెళ్ళకపోవడమే ఏడాదిలో. ఇంతకూ రాదారీ పడవమీద పాకేజీ పెట్టెలు తప్ప, ప్యాసెంజర్లు ఎవరైనా వెడుతున్నారా ఈ రోజుల్లో అనేది ప్రశ్న! ఈ రోజుల్లో వెళ్ళకపోయినా, ఆ రోజుల్లో వెళ్లేవాళ్ళం - రాజమండ్రిలో రాదారిపడవ ఏ మధ్యాహ్నమో ఎక్కితే, మర్నాడుమధ్యాహ్నానికి పాలకొల్లు చేరుకుంటూ వుండేవాళ్ళము. మా బోంట్లు సర్వసాధారణంగా గదులు చూసుకొని, ఏ మినపరొట్టో సాయంత్రం ఫలాహారం చేస్తూ పెరుగు కొనుక్కొని త్రాగి, సాయంసంధ్యను విద్యేశ్వరం లాకు ఆప్రాంతాన్ని కాలం గడిపేవాళ్లు. కతిమ్మ్ల జనం హాల్లోవుండి, ఆ ఆ అగీకొడు జంతికలు శెనగుండలు, చల్లగొలెలూ అవీ కొనుక్కొని, తిని, ఇంత మజ్జిగో, నీళ్లో త్రాగి కాలం గడిపేవాళ్లు

అయితే వరద ఒకలా లేచిందీ అంటే, రాజమండ్రినుంచి నిడదవోలు దాకా ఖాళీ! ఒక్క పడవ వాళ్లు, పడవలో వేసిన సరుకు తప్ప! ఇది కొన్నాళ్లు పరిపాటిగా జరగడం నేనెరుగుదును. సరిగా తేదీలవారీగా జ్ఞాపకం లేకపోయినా, అలా ప్రయాణం చేసిన రోజులు అనేకం వున్నాయి.

రాదారీపడవకు జనం ఎక్కడం ఆ వరద రోజుల్లో నిడదవోలులోనే! నిడదవోలు వద్ద, "వార్ఫు", పూటకూటి ఇళ్లు, హడావిడి హెచ్చుగా వుండేది ఇప్పట్లా, బస్సులు, కార్లు లేని రోజులవి. నర్సాపురం రయిలుపడనికాలమది రాజమండ్రిలో ఎకాఎకీ బెజవాడదాకాపోయే బండెక్కి, నిడదవోలువద్ద సాయంత్రం ఏ అయిదింటికో దిగి, అక్కడ మంచి చేసుకు, రాదారి పడవ గదిలో కూర్చునే రివాజువాణ్ణి—మా అత్తవారి వూరు, 'పెనుమంచిలి,' వెడదామని సంకల్పం

పెనుమంచిలి వెళ్ళడం అంటే, 'మారుటేరు'లో తెలాఅగట్ల రాదారీపడవ దిగి, అక్కడో వంటెద్దుబండి చేసుకుని, ఆచంట చేరి, అక్కడనుండి నడకమీద మైలు మైలున్నర నడిచి, మర్నాటి ఉదయానికిగాని ఆవూరు చేరేవాళ్ళం కాదు. ఇది కొంతవరకు కష్టమైనా, ఆ వయస్సులో కష్టమనిపించేది కాదు. ఎంతదూరమైనా నడిచేవాణ్ణి ఏ నిద్దూరపుపని అయినా చేసేవాణ్ణి! చేసి జయమందేవాణ్ణి! ఆ జయములోనే వుంది అసలు కీర్తి అన్నది అంతా!

ఇంతకూ ఏతావాతా చెప్పొచ్చే దేమిటంటే, ఆ మధ్యాహ్నము రైలెక్కి నిడదవోలులో దిగాను. ఆ రాత్రి రాదారీ పడవ ఎక్కదలచాను.

## కవికొండల వెంకటరావు

నిడదవోలులో ఆ రాత్రి పూటకూళ్లింట భోజనము చేయడానికి బుద్ధి పుట్టింది కాదు, అది అంత శుభ్రంగా వుండదనో ఏమో! అయినా బంధుదర్శనం కూడా నాకు ప్రియమే! ఆ కారణంగా అట్లపాడు-నిడదవోలు మధ్య తిరిగే బల్లకట్టురేవులో నిడదవోలువైపున వున్న "పిండికూరి" వారు మాకు బంధువులవడంచేత, అక్కడ బసచేసి, రాత్రి భోజనం గావించుకొని, అలా అలా రాదారిపడవ ఆవలివొడ్డునో ఈవలి వొడ్డునో ఎక్కొచ్చునే అభిప్రాయంతో ఆ "పిండికూరి"వారింటికి ఆ పూట వెళ్లాను.

"పిండికూరి" వారంటే మా చిన్న పినతండ్రిగారికి అత్తవారు. అసలు వారి యూరు గోలలమామిడాడ అయినా యిక్కడ నిడదవోలులో ఆ పిండికూరి సోదరుల్లో పెద్దతడు ఉద్యోగి అయి, అవూళ్ళో ఒక యిల్లు కట్టడంచేత, ఆ వూరే మా చిన్న పినతండ్రిగారి అత్తవారివూరని చెప్పుకోవడం మామూలు. మరిన్ని మా చిన్న పినతండ్రిగారి అత్తగారు, అత్తగారి తల్లి, ఇద్దరు ముసలివాళ్లు, ఒకరి కంటె ఒకరు ముసలివాళ్ళై, ఇద్దరూ వితంతువులై, ఆచార వ్యవహారాల్లో, ఒకరి కొకరు తీసిపోకుండా వుండేవారు. అవృద్ధురాండ్రను మాదామనే తలంపు నాలో ఆ ప్రొద్దు ప్రజ్వలించింది వాళ్లు ఇద్దఱుండటంచేత ఒకరు కాకపోతే ఒకరు అయినా వంటపెట్టు చేయడానికి సమర్థురాండ్రని నా వూహ. అయినా నేటి నేడంత? నా కోసం వాళ్లు కష్టపడే దెంత?

అంతా ఆ సంజ అలా ఎల్లపొద్దు పడేసరికి—భోజనం అదీ ముగించి నేను నిడదవోలుమదుము కేసి చూచాను. "ఏమి? అప్పుడే మదుగు కేసి చూస్తున్నావు? ప్రయాణమేనా ఏమిటన్నారు ఆ యిరువురూను

"మరేం పని? మిమ్మల్ని చూచాను. మాంవని ఎప్పుడు పడితే అప్పుడే చూడవచ్చు. అతడు ఇంటికి వచ్చేసరికి, చాలా రాత్రి అయ్యేటట్టుంది," అని నేను నాతో వేరే మాటముల్లీ లేని కారణంగా పంచె బిగించి కట్టుకుని "సెలవిప్పించండి." అన్నాను. వాళ్ళుకూడా "వెళ్ళిరా!" అన్నారు.

'వెళ్ళిరా' అన్నది తడవుగా, బల్లకట్టు ఎక్కాను; ఎదరవొడ్డు నంటి అప్పుడే రాదారిపడవలు నర్సాపురంకేసి పోతూ వుండడం చూస్తూ, "ఓరబ్బీ! అందులో ఒక పడవను అందుకోవాలి" అన్నాను. బల్లకటుతోసేవాడు, "అదెంతపని? రోజూ నే చేస్తూండేది అదేగా," అని బల్లకట్టుకు ఓ త్రోపు ఇచ్చాడు.

రాత్రి పడిందికాని, వెన్నెలగా వుంది. శ్రావణశుద్ధ ఏకాసికాబోలు వర్షాకాలము అయినా, ఆనాడు మబ్బుగాని, వానగాని లేదు. నిడదవోలు మదుగులో నీరు నిచ్ఛన్నంగా ప్రవహిస్తూవున్నది. చంద్రుని యొక్క మూర్తి కాంతి తప్ప మరి రెండో కాంతిలేదు. నీరు కలిగిన ధ్వంసతోవున్నా, బాడినీరులాగు లేదు. గోస్తనది వెంపనుండీ, పొర్లుకళింగవాలు అవీ చప్పుడు అవుతూవున్నాయి, హోరుమంటూ ఆవలిగట్టు పచ్చపచ్చగా కనిపిస్తూవుంది. నేనూ బల్లకట్టతడూ కూడా మరో తొందరపాటుగాని, మరో ఏమిటి పాటుగాని లేకుండా, వెడుతున్నాము. అతగాడు "అందడం లేదండి, ఇక్కడ మదుగు," అన్నాడు, గడ బల్లకట్టుమీద పడేస్తూ, ఒడ్డుకట్టిన తాడు లాగుతూ!

మేము అప్పుడే ఒక రాదారిపడవను మించిపోయాం. రెండో రాదారిపడవ తెడ్లు వేసికొంటూ పదాలు పాడుకుంటూ

# ★ ఒకే ఒక గంతు ★

నస్తూ వుంది.—అది దాటిపోయిందా మరి పాలకొల్లు వెళ్ళే పడవ లేనట్టువుంది—

బల్లకట్టాతడు తాడు లాగుతున్నాడు. ఇక అట్లపాడు వైపుకి బల్లకట్టు చేరాలి! నేను బల్లకట్టు వెనుకకొసని నిడదవోలు వైపు నిలబడి వున్నాను. మధ్య మడుగమ్మట ఆరాదారీపడవ తెడ్లమీద పాలకొల్లువైపు అంతా దాటి పోయింది. వెనక భాగంకూడా రాదారీ పడవ నన్ను దాటిపోయింది అని చెప్పవచ్చు ఆపాళంగా కేకెయ్యసాగాను. "ఓహోయి? ఓ అబ్బీ! ఓ రాదారి పడవ అబ్బీ! గదులేమన్నా ఖాళీగా వున్నా' యా? అని 'టాపు' మీద రాదారి పడవచుక్కాని పట్టుకొన్నాతణ్ణి పిలుస్తూ.

అతడు, "లేకేంఅండి! అన్ని గదులు ఖాళీయే! వెనకాలగదులు ముందుగదులు!" అన్నాడు. అతడామాటంటూనే వున్నాడు రాదారి పడవ, ఆమాత్రం ఎడమెంది బల్లకట్టుకు. ఏమాత్రం? ఒకగజం, రెండు గజాలు, మూడుగజాలు—ఇంకా దూరమవుతూ నేవున్నాము. దూకాను బల్లకట్టు మీదనుంచి—మడుగులో నే పడ్డానో—పార్లుకలింగలోకే కొట్టుకుపోయానో—అని అనుకొన్నారు అంతాను.—బల్లకట్టాతనితో చెప్పనైనా చెప్పలేదు. అతడు అలా వింటూనే వున్నాడు. నా ప్రశ్న ఇంకా అతని చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే వుంది.

నేను అదూకుదూకు ఆంజనేయుని దూకులాధూకి, రాదారి పడవ వెనుకకొసని చుక్కాని నడిపేకొయ్యకుతగిలి నిలబడ్డాను, ఆమధ్యను వెన్నెల కరిగిపోయిందన్నట్టు! బలకట్టాతడు తన బల్లకట్టుమీద నిలబడి తన పని మఱచి చూశాడు నావంక. రాదారి పడవతెడ్డీత గాళ్లు చూసేరు తెడ్లాపి నావంక.

"ఎంతపని చేశావయ్యా! ఎంతపని చేశావయ్యా!" అన్నాడు చుక్కాని నడిపే ఆసామీ! "ఎంతపనిచేశాను? ఇదిగో నీ బాటుగ! వెనుక గది చూపించు!" అన్నాను నేను.

"వెనకగది చూపించినట్టేవుంది ఈ దాకా మాకు! చచ్చిపోదువు కాదుటయ్యా నీళ్ళలో పడి!" అని అన్నాడు. "మధ్యనంతా నీళే! ఇది అందని మడుగుకూడాను" అని రెట్టించాడు. అంటే అతగానితో "నీరూ లేదు. నురగాలేదు అంతా వెన్నె"లంటూ చుట్టూ ఉపలక్షిస్తూ, వెనకగదిలో క్షేమంగా ప్రవేశించాను.

మరి కిమన్నాస్తి కుక్కినపేనులా! నేను! కాని చావలేదు దానిలా! ★


## సరిక్రొత్త ట్యూడర్ వాచీలు


మీ చేతి మణికట్టుమీద సొగసుగ కనపడేలా డిజైను చేయబడిన లేడీస్ వాచీలు


ఈ సుందరమైన వాచీలలో ఒక దానిని ఎన్నుకొనండి. ఇవి మీ చేతి మణికట్టుకు వన్నె తెచ్చుటయే కాక మీరు ధరించే అందమైన బట్టలతో జతపడేటట్లు ప్రత్యేకముగా డిజైను చేయబడినవి.

రోలెక్స్‌వారి ట్యూడర్ వాచీలు సుందరమైన పక్కీలో తయారుచేయబడినవి వీనిలో దిట్టమగు ఆంటిమేగ్నటిక్ మరియు 17 జ్యూయలుల యంత్రము కలదు కచ్చితమునకు పేరుపొందిన వీని రోలెక్స్ యంత్రము ఎల్లప్పుడూ సరియైన టైము చూపును.



ట్యూడర్
రోలెక్స్ వారిచే
తయారుచేయబడినది




ఎంతో నాణ్యమైన వాచీలు; కాని వీని ధర తక్కువ. స్టీల్‌బేక్‌గల బంగారు ప్లేటు చేయబడిన కేసులలో—ధర ఒక్కంటికి రు. 185/- (అమ్మకపు పన్ను అదనము)

రోలెక్స్ వాచ్ కంపెనీ (ఈస్టరన్) ప్రైవేట్ లిమిటెడ్

దక్షిణ భారతదేశమునకు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు·
పి. ఆర్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మౌంట్ రోడ్, మద్రాసు

R. 3191